క్లుప్తంగా

బంగారు, వెండి పుష్పాలతో మరిడమ్మకు పూజలు

పెద్దాపురం: కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా పేరొందిన పెద్దాపురం మరిడమ్మ అమ్మవారికి శుక్రవారం బంగారు, వెండి పుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ట్రస్టీ చింతపల్లి బ్రహ్మాజీ, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ సీహెచ్. వి.రామ్మోహనరావుల ఆధ్వర్యంలో అమ్మవారి ప్రత్యేక అభిషేకాలు, చండీహోమంతో పాటు బంగారు పుష్పాలతో పూజలు నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నూకాలమ్మవారికి చిల్లర నాణేలతో అలంకరణ



సామర్లకోట: స్థానిక స్టేషన్ సెంటర్‌లో వేంచేసి యున్న నూకాలమ్మవారిని శుక్రవారం చిల్లర నాణేలతో అలంకరించారు. కొత్త అమావాస్యను పురస్కరించుకొని ఆలయంలో నెలరోజుల పాటు ఉత్సవాలు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా పంచారామ క్షేత్ర దీపారాధన సంఘ సభ్యులు రూ.30 వేల విలువైన రూపాయి, రెండు రూపాయల నాణేలతో అలంకరణ చేశారు. పెద్ద ఎత్తున మహిళలు పూజలు చేశారు. నూకాలమ్మ పారాయణ కమిటీ సభ్యులు ఉదయం నుంచి సాయంత్రం వరకు పారాయణ చేశారు. అమ్మవారి అలంకరణను తిలకించడానికి భక్తులు తరలి వచ్చారు. ఆలయ ధర్మకర్త వల్లూరి బుల్లియ్య ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు సాయి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు బొమ్మలరావు, యార్లగడ్డ శ్రీనివాసు, సత్తి అరుణ భక్తులకు సేవలందించారు.

బాధిత కుటుంబానికి చేయూత

కొత్తపల్లి: అగ్నిప్రమాద బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం తరపున అన్నివిధాలా ఆదుకుంటామని మండల కో ఆప్షన్ సభ్యుడు కారే శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పొన్నాడ శివారు కోనపాపపేటలో బొందు లోవరాజుకు చెందిన తాటాకిల్లు ఇటీవల ప్రమాదవశాత్తూ కాలిపోయింది. శుక్రవారం బాధిత కుటుంబాన్ని వైఎస్సార్ సీపీ నాయకులు పరామర్శించి ఎమ్మెల్యే పెండెం దొరబాబు అందించిన రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో అర్జిల్లి నాగేశ్వరరావు, ఉమ్మిడి అప్పారావు, ఎరుపల్లి దేవుడు, ఉమ్మిడి రమణ, అర్జిల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మండలం అంతా ఒకే పోలీసు స్టేషన్ పరిధి

సామర్లకోట: ప్రభుత్వ నిర్ణయం ప్రకారం మండలం అంతా ఒకే పోలీసు స్టేషన్ పరిధిలోకి వస్తుందని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు విలేకర్లకు తెలిపారు. ఇప్పటి వరకు వీకే రాయపురం, మాధవపట్నం ఇంద్రపాలెం పోలీసు స్టేషన్ పరిధిలో ఉండేవి. ఉండూరు. పి. వేమవరం, గొంచాల, నవర, పవర, అచ్చంపేట, పనసపాడు గ్రామాలు తిమ్మాపురం పోలీసు స్టేషన్ పరిధిలో ఉండేవి. దాంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతో మండలం అంతా ఒకే పోలీసు స్టేషన్ పరిధిలో ఉండే విధంగా జీఓ జారీ చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలో పెద్దాపురం, సామర్లకోట పోలీసు స్టేషన్లు మాత్రమే ఉంటాయన్నారు.

వైద్య సిబ్బంది ర్యాలీ

పెద్దాపురం: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఏరియా ఆసుపత్రి సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయవాదులు అత్తిలి ప్రభాజీ, విశాలక్ష్మి, వైద్యులు సతీష్‌రెడ్డి, ఐసీటీసీ కౌన్సిలర్ బి.శ్రీనివాసరావు, వల్లీ, నాగబాబు, రామప్రసాద్, శ్రీనుబాబు, మానవ హక్కుల సంఘం నాయకుడు అప్పలకొండ పాల్గొన్నారు.

గ్రామాలే దేశానికి పట్టు గొమ్మలు

పిఠాపురం: గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం ప్రగతి పథంలో పయనిస్తుందని మేఘా ఇంజినీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ కంపెనీ చైర్మన్ పీపీ రెడ్డి అన్నారు. పిఠాపురం మండలం జములపల్లిలో ఆయన సొంత నిధులతో నిర్మించిన గొర్రిఖండి వంతెనను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు పూల బాటలు వేసి ఘన స్వాగతం పలికారు. ఏళ్ల నాటి సమస్యకు ఆయన పరిష్కారం చూపించారని ప్రజలు కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది గ్రామాలకు పని చేసే విధంగా ఒక పెద్ద ఆస్పత్రిని కట్టిస్తానని, గ్రామస్తులు ప్రభుత్వం నుంచి అనుమతి తెచ్చుకుని స్థలం చూపించాలని కోరారు. జములపల్లి నుంచి పిఠాపురానికి రోడ్డు నిర్మించడానికి చర్యలు తీసుకుంటానని ఆయన గ్రామస్తులకు హామీ ఇచ్చారు. మేఘా ఇంజినీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్ రమ, గ్రామ సర్పంచ్ పెద్దింటి రజని, గ్రామస్తులు పాల్గొన్నారు.

రబీ వరి కోతలకు శ్రీకారం

- ఆశాజనకంగా పంట
- మెషీన్లతో కోయిస్తున్న రైతులు
- వాతావరణంలో మార్పులతో ఆదరాబాదరాగా పంట ఒబ్బిడి



పిఠాపురం బ్రాంచ్ కెనాల్ పరిధిలో యంత్రాలతో వరికోతలు

పిఠాపురం: నియోజకవర్గంలో రబీ వరి కోతలకు రైతులు శ్రీకారం చుట్టారు. పిఠాపురం, కొత్తపల్లి మండలాల్లో ముందుగా నాట్లు వేసిన చోట పంట కోత దశకు చేరుకోవడంతో రైతులు కోతలను ప్రారంభించారు. కూలీ రేట్లు పెరగడంతో రైతులు వరి కోత యంత్రాలపైనే ఆధారపడుతున్నారు. ఎప్పుడూలేని విధంగా 50 శాతంపైగా రైతులు ఈ ఏడాది వరికోత యంత్రాలను ఆశ్రయిస్తున్నారు. గత నాలుగు రోజులుగా ఆకాశం మేఘావృతమే వాతావరణం ఇబ్బందికరంగా ఉండడంతో పంటను త్వరితగతిన ఒబ్బిడి చేసుకునేందుకు వరికోత యంత్రాలను ఉపయోగించాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు . ఎకరాకు రూ 2800 వరకు వరికోత యంత్రానికి అద్దెగా ఇస్తున్నామని రైతులు తెలిపారు.

వర్షాలు ఇబ్బంది పెట్టినా..

నియోజకవర్గంలో ఈ ఏడాది రబీ వరి పంటలు ఆశాజనకంగా ఉన్నాయి. శివారు ప్రాంతాలకు సైతం సాగునీరు పుష్కలంగా అందడంతో పంటలు బాగా పండాయి. ఖరీఫ్‌లో అకాల వర్షాలు, వరదలు, తుపానుల వల్ల కొంత మేరా నష్టం కలిగినా పంటలు మాత్రం రైతుల్లో ఆనందాన్ని నింపాయి. ప్రస్తుతం రబీలో అకాల వర్షాలు రైతును కొంత ఇబ్బంది పెట్టినా చివరకు సానుకూలంగానే కోతదశకు తీసుకువచ్చాయి.

ప్రభుత్వ ప్రోత్సాహంతో..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కర్షకులకు అండగా నిలుస్తున్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తున్నారు. గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి అన్నదాతలకు కావాల్సిన ఎరువులు, పురుగు మందులు సబ్సిడీపై అందిస్తున్నారు. ఏలేరు, పీబీసీ పరిధిలో రబీసాగుకు పూర్తిస్థాయిలో నీరు అందించడంతో రైతులు ఉత్సాహంగా రబీ వరిసాగు చేశారు. పీబీసీ పరిధిలోని కొత్తపల్లి, పిఠాపురం, గొల్లప్రోలు తదితర ప్రాంతాల్లో ఇప్పటికే 40 శాతానికి పైగా వరిపంట కోత దశకు చేరుకుంది.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు

ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయశాఖాధికారుల సమీక్షలో రబీ ధాన్యం కొనుగోలుపై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో ఇప్పటికే అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు రంగం సిద్ధం చేశారు. రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

పి.శాంతి, ఏడీఏ, పిఠాపురం

వైభవంగా శృంగార వల్లభుడి శ్రీపుష్పోత్సవం



శృంగార వల్లభుడికి శ్రీ పుష్పోత్సవం నిర్వహిస్తున్న వేద పండితులు

పెద్దాపురం: మండలంలోని తొలి తిరుపతి శృంగార వల్లభ స్వామి దివ్య కల్యాణోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి శ్రీ పుష్పోత్సవం వైభవంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత శృంగార వల్లభుడు ప్రత్యేక అలంకరణలో దర్శనమివ్వగా ఆలయ కార్యనిర్వహణాధికారి పులి నారాయణ మూర్తి, ఆలయ కమిటీ సభ్యులు కర్రి జగదీష, రాకుర్తి కుమారి, పుల్లేటి కుమారి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, నారాయణాచార్యుల పర్యవేక్షణలో వేద పండితులు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి శృంగార వల్లభుడికి శ్రీపుష్పోత్సవాన్ని కన్నుల విందుగా నిర్వహించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు, స్వీట్లు, పుష్పాలను సమర్పించారు. ఎంపీటీసీ సభ్యుడు కుంచే బుచ్చిరాజు, దేవదాయ శాఖ సిబ్బందితో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జనం నోట జగనన్నే మా భవిష్యత్తు



చిత్రాడలో ఎమ్మెల్యే దొరబాబు ఫోన్‌కు మిస్డ్ కాల్ ఇచ్చిన విద్యార్థిని



పీబీ దేవంలో జగనన్నే మా భవిష్యత్తు స్టిక్కరును సత్యనారాయణమూర్తికి అందజేసిన దవులూరి దొరబాబు



సదస్సులో మాట్లాడుతున్న దొరబాబు



కుతుకుడుమిల్లిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు

- చిత్రాడలో కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే పెండెం దొరబాబు
- పీబీ దేవంలో జగన్ పాలనపై అభిప్రాయాలు సేకరించిన దవులూరి

పిఠాపురం: ప్రజల ఇంటి దగ్గరకే పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనను చూసి జనం జగనన్నే మా భవిష్యత్తు అంటున్నారని ఎమ్మెల్యే పెండెం దొరబాబు తెలిపారు. పిఠాపురం మండలంలోని చిత్రాడలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లిన ఆయన లబ్ధిదారులను ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. అన్ని పథకాలు సక్రమంగా అందుతున్నాయని, ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు మద్దతు తెలిపారు. తాము వైఎస్సార్ సీపీ కుటుంబ సభ్యులమంటూ సీఎం వైఎస్ జగన్ చిత్ర పటంతో కూడిన స్టిక్కర్‌ను తమ ఇళ్లకు అతికించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెండెం దొరబాబు మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్లినా మాకు ప్రభుత్వ పథకాలు రాలేదని చెప్పిన వారు కనిపించడం లేదన్నారు. పైసా ఖర్చు లేకుండా తమకు పథకాలు అందుతున్నాయని చెబుతున్నారన్నారు. పథకాల పంపిణీలో అక్రమాలు జరిగాయని తప్పుడు ప్రచారాలు చేస్తున్న టీడీపీ నేతలు దమ్ముంటే ఒక్కటైనా నిరూపించాలని సవాల్ విసిరారు. కుల మత వర్గ విభేదాలు, పైరవీలు లేకుండా అర్హత ఒక్కటే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని తెలిపారు. తప్పుడు ప్రచారాలు చేస్తున్న ప్రతి పక్షాలకు ప్రజలే బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సునీత, వైఎస్సార్ సీపీ నేతలు నడిగట్ల చింతలరావు, కారే శ్రీనివాసరావు, అరిగెల రామయ్యదొర, గండేపల్లి బాబీ, ఆనాల సుదర్శన్, బాలిపల్లి రాంబాబు, కర్రి ప్రసాద్ పాల్గొన్నారు.

అవగాహన సదస్సు

సామర్లకోట: జగనన్నే మా భవిషత్తు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్దాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో పార్టీ నాయకులకు, కార్యకర్తలకు శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ ప్రజల గుండెల్లోంచి వచ్చిన మాటే 'జగనన్నే మా భవిషత్తు' అని పేర్కొన్నారు. సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులతో కలిసి ఆయా వార్డులు, గ్రామాల్లో ఉన్న పార్టీ నాయకులు ప్రతీ ఇంటికి వెళ్లాలన్నారు. ఈ నెల 20వ తేదీ వరకు 14 రోజుల పాటు ప్రతీ ఇంటికి వెళ్లి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన, గత తెలుగుదేశంలో చేసిన మోసాలపై ప్రజలకు వివరించవలసి ఉంటుందన్నారు. వారి అంగీకారంతో వారి ఇంటికి పార్టీ స్టిక్కర్ అతికించాలన్నారు. అర్హత ఉండి పథకాలు అందకపోతే వారిని గుర్తించి పథకాలు అందేవిధంగా చేస్తామన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల మద్దతు కోరాలన్నారు. నియోజకవర్గ పరిశీలకులు గిరిజాల బాబు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డితోనే తమకు మేలు జరుగుతుందని ప్రతీ ఒక్కరూ భావిస్తున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రజల ఆశీస్సులు తీసుకోవాలన్నారు. రాష్ట్ర అయ్యోరక కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఆవాల రాజేశ్వరి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు ఆవాల లక్ష్మీనారాయణ, కంటే వీర్రాఘవరావు, పార్టీ పంచాయతీరాజ్ విభాగపు జిల్లా అధ్యక్షుడు మోరంపూడి శ్రీరంగనాయకులు, ఎలిశెట్టి నరేష్, పెద్దాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసీమంగతాయారు, జెడ్పీటీసీ సభ్యుడు గవరసాని సూరిబాబు, ఎంపీపీలు బొబ్బరాడ సత్తిబాబు, పెంకే సత్యవతి, మార్కెట్ కమిటీ చైర్మన్ మేడిశెట్టి వీరభద్రం, వైస్ చైర్మన్ మోరంపూడి రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్లు ఉబా జాన్‌మోజెస్, నెక్కంటి సాయిప్రసాద్, కనకాల మహాలక్ష్మీ, పట్టణ పార్టీ అధ్యక్షుడు మద్దాల శ్రీను, సొసైటీ అధ్యక్షులు వీరంరెడ్డి నాని, ఉటా వాసు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఇలా..

కొత్తపల్లి: మండల పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ వలంటీర్ల ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల ఫోన్ల నుంచి 82960 82960 నంబరుకు మిస్డ్ కాల్స్ చేయించారు. ఇంటి గోడలపై స్టిక్కర్లు అతికించారు. గత నాలుగేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు.

జగన్ పాలనపై అభిప్రాయ సేకరణ

సామర్లకోట: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై అభిప్రాయాలు వ్యక్తం చేయాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు కోరారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని పీబీ దేవం గ్రామంలో శుక్రవారం ఆయన ప్రారంభించారు. గ్రామానికి చెందిన వృద్ధుడు సందవోలు వీరవెంకట సత్యనారాయణమూర్తిని కలిసి జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై అభిప్రాయాలను సేకరించారు. ముఖ్యమంత్రి పాలనలో మంచి జరిగినట్లు భావిస్తే మీ ఫోన్ నుంచి మిస్డ్‌కాల్ ఇవ్వాలని కోరిన వెంటనే ఆయన మిస్డ్ కాల్ ఇచ్చారు. అదేవిధంగా జగనన్నే మా భవిష్యత్తు అని చాటి చెప్పే విధం గా సిక్టర్లు అతికించడానికి మూర్తి అంగీకరించారు. కరపత్రంలోని ఐదు ప్రశ్నలకు ఆయన నుంచి సమాధానం తీసుకున్నారు. గత తెలుగుదేశం పాలనపై ఆయన వ్యతిరేకతను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ స్థానిక నాయకత్వంతో నియోజకవర్గానికి మేలు జరుగుతోందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిశీలకుడు గిరిజాల బాబు, ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, గ్రామ సర్పంచ్ నీలపాల సత్యనారాయణ, ఉప సర్పంచ్ మలకల సత్యవేణి, ఎంపీటీసీ సభ్యులు మలకల సూరిబాబు, డాక్టరు వైవీబీ ప్రసాదరావు, వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, పార్టీ పంచాయతీరాజ్ విభాగపు జిల్లా అధ్యక్షుడు మోరంపూడి శ్రీరంగనాయకులు, ఎలిశెట్టి నరేష్, ముత్యాల రాజబ్బాయి, ఏఎంసీ చైర్మన్ మేడిశెట్టి వీరభద్రం, వైస్ చైర్మన్ రమేష్, సొసైటీ అధ్యక్షులు వరహాల బాబు, వీరంరెడ్డి నాని, ఉటా వాసు పాల్గొన్నారు.

ఒంటరిగా పోటీ చేసే దమ్ముందా ?

ప్రతిపక్షాలకు ఎమ్మెల్యే పెండెం దొరబాబు సూటి ప్రశ్న



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెండెం దొరబాబు

పిఠాపురం: రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో పొత్తులు లేకుండా ఒంటరిగా పోటీ చేసే దమ్ము ప్రతి పక్షాలకు ఉందా ? అని ప్రశ్నించారు ఎమ్మెల్యే పెండెం దొరబాబు. పిఠాపురం మండలం చిత్రాడలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింహం సింగిల్ గానే వస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వెస్ జగన్‌మోహన్ రెడ్డి ఒంటరిగా పోటీ చేసి 175కు 175 నియోజకవర్గాల్లో గెలుస్తారని చెప్పారు. శుక్రవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో సుమారు 7 లక్షల మంది కన్వీనర్లు, గృహ సారథులు ప్రతి ఇంటికీ వెళ్లి సీఎం జగన్ ప్రభుత్వం చేపట్టి అమలు చేస్తున్న పథకాల తీరును ప్రజల అభిప్రాయాల ద్వారా తెలుసుకుంటారన్నారు. సుమారు ఐదు కోట్ల మంది ప్రజలను 1.60 కోట్ల కుటుంబాలను కలుసుకుని గత ప్రభుత్వ హయాంలో, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో పథకాల పంపిణీపై ప్రశ్నల ద్వారా పీపుల్స్ సర్వే నిర్వహిస్తారని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వం హయాంలో జన్మభూమి కమిటీల ద్వారా అవినీతి అక్రమాలకు పాల్పడమే కాకుండా అర్హతతో పని లేకుండా పైరవీలకే ప్రాధాన్యత ఇచ్చారన్నారు. తమ ప్రభుత్వంలో అర్హత మాత్రమే ప్రామాణికంగా ప్రతీ ఒక్కరికీ పథకాలు అందిస్తున్నట్టు చెప్పారు. సుమారు 97 శాతం మంది వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు.

ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



క్రీస్తు శాంతి ప్రార్థనా మందిరంలో ఏసు పలికిన మాటను బోధిస్తున్న సత్యానందం



చర్చిలో ప్రార్థనలు చేస్తున్న మహిళలు



సామర్లకోటలో ఏసు శిలువ యాత్ర

పెద్దాపురం: పాపులను రక్షించేందుకు క్రీస్తు ఏసు మానవ రూపంలో జన్మించి శిలువ ధ్యానంలో మృతిచెంది జనులకు ఇచ్చిన మాటను నెరవేర్చేందుకు మూడో రోజున సమాధి నుంచి లేచి పునరుత్థానం చెందారని పలువురు దైవజనులు అన్నారు. పెద్దాపురం అర్బన్, రూరల్ ప్రాంతాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అన్ని దేవాలయాల్లో ప్రజలు ప్రత్యేక సిలువ ధ్యాన ఆరాధనలు నిర్వహించారు.

క్రీస్తు శాంతి ప్రార్థనా మందిరంలో...

మండలంలోని దివిలి, తిరుపతి, చదలాడ, కాండ్రకోట, విరవ క్రీస్తు శాంతి ప్రార్థనా మందిరాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. దైవజనులు నంగిన సత్యానందం, నంగిన శామ్యూల్ సుదీప్‌లు ఆయా ఆలయాల్లో సిలువ ధ్యాన ప్రార్థనలు నిర్వహించి ఏసు సిలువలో పలికిన ఏడు మాటలను బోధించారు. సుమారు 800 మంది విశ్వాసులు ఉపవాసముండి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంగిన శాంతకుమారి, నంగిన ప్రేమలత, రాయవరపు సత్య, వీరబాబు అధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

తండ్రి ,కుమార, పరిశుద్ధాత్మ సంఘం ఆధ్వర్యంలో...

స్థానిక జగ్గంపేట రోడ్డులోని తండ్రి కుమార పరిశుద్ధాత్మ సంఘం ఆధ్వర్యంలో సిలువ ధ్యాన ఆరాధన ఘనంగా నిర్వహించారు. వందల సంఖ్యలో విశ్వాసులు క్రీస్తు ఆరాధనలో భాగస్వాములు కాగా పరంజ్యోతిమ్మ క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను బోధించారు. దానియేలు, రౌతు సూరిబాబు, వరప్రసాద్ పాల్గొన్నారు.

స్వర్ణదేవాలయం, లూథరన్ చర్చిల్లో..

పట్టణంలో స్థానిక బైబిలు మిషన్ స్వర్ణదేవాలయం శుభ శుక్రవారం క్రీస్తు ధ్యాన ఆరాధనలు ఘనంగా నిర్వహించారు. బైబిల్ మిషన్ సెక్రటరీ , దైవజనులు ఇమ్మానియేలు క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను జ్ఞాపకం చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదురుగా ఉన్న లూథరన్ చర్చిలో సిలువ ధ్యాన ఆరాధన నిర్వహించారు.

కల్వరి మిరాకిల్ చర్చిలో..

కట్టమూరు పుంత కల్వరి మిరాకిల్ చర్చిలో శుభ శుక్రవారం ఆరాధానలు ఘనంగా నిర్వహించారు. క్లాప్స్ అధ్యక్షుడు లంక పురుషోత్తమ్‌దాస్ ఆధ్వర్యంలో సిలువ ధ్యాన ప్రసంగం అందించారు. దైవజనురాలు మేరీ రాజాకుమారి, సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో..

కొత్తపల్లి: మండల వ్యాప్తంగా శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. క్రైస్తవులు ఏసు క్రీస్తు శిలువతో గ్రామాల్లో ర్యాలీలు చేశారు. ఉప్పాడలోని బేతేల్ బాప్టిస్ట్ చర్చితో పాటు కొత్తపల్లి, వాకతిప్ప, కొండెవరం, గోర్స, రమణక్కపేట తదితర గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఏసు సిలువతో యాత్ర

సామర్లకోట: పట్టణ, మండల పరిధిలో భక్తి శ్రద్ధలతో పవిత్ర శుక్రవారం జరుపుకున్నారు. జీసెస్‌ను సిలువపై వేలాడదీసిన రోజును గుడ్ ఫ్రైడేగా జరుపుకున్నారు. స్థానిక బ్రౌన్‌పేట నుంచి ఏసుప్రభు వేషధారణలో ఉన్న వ్యక్తి సిలువ మోస్తుండగా రాజ భటుల వేషధారులు కొరడాలతో కొడుతూ పట్టణ వీధుల గుండా యాత్ర నిర్వహించారు. ఈ మేరకు పాస్టర్లు ప్రార్థనలు చేశారు. సాయంత్రం వరకు క్రైస్తవులు ఉపవాస దీక్ష చేశారు. ఆయా చర్చిలలో ప్రార్థనలు చేశారు. దాంతో పట్టణ, మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో చర్చిలు భక్తులతో నిండిపోయాయి. ఆర్‌సీఎం చర్చి ఫాదర్ ఎస్వీఐ శేఖర్ ఆధ్వర్యంలో సిలువ యాత్ర జరిగింది. పట్టణంలో నిర్వహించిన ఏసు శిలువ యాత్ర కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఉబా జాన్‌మోజెస్, దవులూరి చారిటబుల్ ట్రస్టు అధినేత, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు దవులూరి దొరబాబు, కౌన్సిలర్లు రెడ్డి లోవకుమారి, పాలిక కుసుమ, మర్రి శేషారావు, పిట్టా సత్యనారాయణ, వారా పాప పాల్గొన్నారు.

ఐక్యతతోనే సంఘాల బలోపేతం



సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు సూర్యసుబ్బారావు

కొత్తపల్లి: సభ్యులందరూ కలిసి కట్టుగా ఉంటేనే సంఘాలు బలపడతాయని కాకినాడ జిల్లా ప్రొఫెషనల్ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట సూర్య సుబ్బారావు అన్నారు. స్థానిక ముప్పారావు అచ్చియమ్మ కల్యాణ మండపంలో శుక్రవారం కాకినాడ జిల్లా ప్రొఫెషనల్ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫొటో గ్రఫీ వృత్తి ఎంతో గౌరవ ప్రదమైనదన్నారు. ప్రస్తుత జ్ఞాపకాలను భవిష్యత్తులో చెరిగిపోని గుర్తులుగా అందించేవి ఫొటోలేనన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ల యూనియన్లు ఉన్నాయన్నారు. ఈ వృత్తిపై ఆధారపడ్డి ఉన్న ప్రతి ఒక్కరికీ గుర్తింపు కార్డు తప్పనిసరి అన్నారు. రాజమహేంద్రవరానికి చెందిన శివరామ పెంటోనింక్ కలర్ ల్యాబ్ అధినేత మరళి జిల్లా కార్యవర్గ సభ్యులను శాలువా, పూలమాలతో సత్కరించారు. జిల్లా తక్షణ సహాయ నిధికి రూ.25 వేలు అందజేశారు. కార్యక్రమంలో సంఘ మండలాధ్యక్షుడు కాశీ, కార్యదర్శి బాబీ, జిల్లా గౌరవాధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.